# రహదారే జీవనాధారం

**బీబీనగర్–నవభూమి:** అది జాతీయ రహదారి రోజుకు వేలాది వాహనాలు అటు ఇటు మెరుపు వేగంతో దూసుకుపోతుంటాయి. రెప్ప మాటున ఆదమరిస్తే క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండనకా..వాననకా చేతి లో పండ్ల కవర్లు పట్టుకుని గంటల తరబడి ఎండ లో నిలుచుంటారు. వాటిని విక్రయించేందుకు ఎదురుగా వచ్చే వాహనాల వద్దకు పోటీ పడి ఎదురెల్లి పండ్లు విక్రయిస్తుంటారు. ఇలా వచ్చిన డబ్బులతోనే వారు కుటుంబాలను వెళ్లదీయాలి. ఒక వేళ పండ్లు ఎవరూ కొనుగోలు చేయక పోతే నష్టాలనూ భరించాల్సిందే. ఇదీ చిరు వ్యాపారుల జీవన పోరాటం. ఎండనక వాననకా రహదారులపై వ్యాపారం చేస్తే తప్ప పూట గడవడం కష్టమే. కుటుంబ పోషణ కోసం ప్రమాదకర పరిస్థితుల్లో రహదారుల వెం ట చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిన్నారు. రెక్కాడితే గాని డొక్క నిండని చిరు వ్యాపారుల జీవన స్థితిగతులపై ప్రత్యేక కథనం.. బీబీనగర్ మండలంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన గిరిజన, దళిత, నిరుపేద కుటుంబాలకు చెందిన ఎంతో మంది జాతీయ రహదారిని ఆధారం చేసుకుని గూడూరు టోల్ ప్లాజా వద్ద దాదాపు 100మంది చిరు వ్యాపారాలు చేస్తున్నారు. సీజనలు బట్టి మామిడి, సితాఫలాలు, జామ, తాటి ముంజలు, సపోట తదితర పండ్లను రహదారుల వెంట విక్రయిస్తున్నారు. మరి కొందరు ఇతర ప్రాంతాల నుంచి తాటి కాయలు, జామకాయలు ఆటోల్లో తీసుకువచ్చి విక్రయిస్తు జీవనం గడుపుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డు పక్కనే తాటి కమ్మలు, చెట్ల కొమ్మల నీడన గుడారాలు ఏర్పాటు చేసుకుని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. చిన్న చి న్న వ్యాపారాల కోసం వారు ఒంటిపై ఉన్న కొద్దో గొప్పో బంగారాన్ని తాకట్టు పెట్టి కొందరు, అధిక వడ్డీలకు అప్పు తెచ్చి.. మరి కొందరు పండ్ల వ్యా పారం చేస్తున్నారు. దీంతో రోజంతా కష్టపడితే వచ్చే సంపాదనలో వడ్డీలకు పోగా మిగిలిన దాం తో కుటుంబాలను పోషించుకుంటున్నారు. తమలాంటివారిని ప్రభుత్వం వ్యాపారాలు నిర్వహించేందుకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.జాతీయ రహదారే ఆధారం..జిల్లాలోని హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి(163) ఎంతో మంది చిరు వ్యాపారుల కు జీవనాధారంగా మారింది. హైదరాబాద్– వరంగల్ జాతీయ రహదారిపై బీబీనగర్ మండ లం గూడూరు టోల్‌ప్లాజా వద్ద అలాగే ఆలేరు– వంగపల్లి బైపాస్ రహదారులు అడ్డాగా మారిం ది. నిత్యం రాకపోకలు కొనసాగించే వేలాది మం ది వాహనాదారులు దయ తలిచి వీరి వద్ద పండ్ల ను విక్రయిస్తేనే ఆరోజుకు వీరి ఆకలి తీరుతుంది.రోడ్డు పక్కనే స్థలం కేటాయిస్తే..గూడూరు టోల్‌ప్లాజా సమీపంలో ఉన్న రైల్వేట్రాక్‌కు జాతీయ రహదారికి మధ్యన ఖళీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని చదును చేస్తే చిరువ్యాపారం చేసుకోవడానికి స్టాళ్లు పెట్టుకునే అవకాశం ఉంటుందని చిరు వ్యాపారులు పేర్కొంటున్నారు. అలాగే వాహనాలు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.ఎండలోనే రోజంతా పొద్దుగాల నుంచి చీకటి అయ్యే వరకు నిలబడే ఉంటాం. సీజన్లను బట్టి జామ కాయలు, సీతాఫలాలు, మామిడి, సపోట ఇలా రకరకాల పండ్లను ఇతర ప్రాంతాల నుంచి కొనుకొచ్చుకుని ఇక్కడ విక్రయిస్తుంటాం. గంటల తరబడి రోడ్డు పక్కన ఎండలోనే నిలబడి విక్రయిస్తుంటాం. కాళు ,, చేతులు నొప్పి పెట్టినా అన్నీ భరిస్తాం. ప్రభుత్వం మాలాంటోళ్లను ఆదుకోవాలి.ఈదమ్మ, పండ్ల వ్యాపారి, భట్టుగూడెం భయం గుప్పిట్లో వ్యాపారం రోడ్డు పక్కన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పండ్లను విక్రయిస్తున్నాం. వేలాది వాహనాలు అటు, ఇటు వేగంగా వెళుతుంటాయి. ఏమాత్రం ఆదమరిచినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. అయినప్పటికీ గత్యంతరం లేక భయం భయంగా గడుపుతూ పండ్లను విక్రయించి, జీవనం కొనసాగిస్తున్నాం.శాంతి, పండ్ల వ్యాపారి ఎర్రబెట్టు తండా వ్యాపారాలకు స్థలం కేటాయించాలి రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలి. జాతీయ రహదారి పక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు కేటాయించి సౌకర్యాలు కల్పించాలి. చిన్న చిన్న కొట్లు వేసుకునేందుకు అవకాశం కల్పించి ప్రభుత్వం రుణాలు అందజేయాలి.బోడ కృష్ణ, పగిడిపల్లి పొద్దుగాల నుంచి చీకటి అయ్యే వరకు నిలబడే ఉంటాం. సీజన్లను బట్టి జామ కాయలు, సీతాఫలాలు, మామిడి, సపోట ఇలా రకరకాల పండ్లను ఇతర ప్రాంతాల నుంచి కొనుకొచ్చుకుని ఇక్కడ విక్రయిస్తుంటాం. గంటల తరబడి రోడ్డు పక్కన ఎండలోనే నిలబడి విక్రయిస్తుంటాం. కాళ్లు, చేతులు నొప్పి పెట్టినా అన్నీ భరిస్తాం. ప్రభుత్వం మాలాంటోళ్లను ఆదుకోవాలి.ఈదమ్మ, పండ్ల వ్యాపారి, భట్టుగూడెం భయం గుప్పిట్లో వ్యాపారం రోడ్డు పక్కన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పండ్లను విక్రయిస్తున్నాం. వేలాది వాహనాలు అటు, ఇటు వేగంగా వెళుతుంటాయి. ఏమాత్రం ఆదమరిచినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. అయినప్పటికీ గత్యంతరం లేక భయం భయంగా గడుపుతూ పండ్లను విక్రయించి, జీవనం కొనసాగిస్తున్నాం.శాంతి, పండ్ల వ్యాపారి ఎర్రబెట్టు తండా వ్యాపారాలకు స్థలం కేటాయించాలి రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలి. జాతీయ రహదారి పక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు కేటాయించి సౌకర్యాలు కల్పించాలి. చిన్న చిన్న కొట్లు వేసుకునేందుకు అవకాశం కల్పించి ప్రభుత్వం రుణాలు అందజేయాలి.






నవభూమి

నల్లగొండ

అనుబంధం

12 నవంబర్,2024 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


రైతు పండించిన ధాన్యమంతటికి

# బోనస్ అందించాలి

◆ మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** రైతులు పండించిన సన్న, దొడ్డు రకాల ధాన్యానికి బోనస్ అందించాలని, మద్ధతు ధరతోపాటు బోనస్ అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ప్రకటించిందని, అలా కాకుండా దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం విక్రయించేందుకు అనేక నిబంధనలను పెట్టారని, ఆ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం అమ్ముకునే పరిస్థితిలో రైతులు లేరన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారపట్టేం దుకు స్థలం, సమయం లేదని, మిల్లుల్లో నేరుగా పచ్చిధాన్యం తీసుకోవడం వల్ల మిల్లుల్లోనే ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు.రైస్ మిల్లుల్లో అమ్మే ధాన్యాన్ని యూనిట్‌గా తీసుకోని అక్కడ ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వానాకాలం సీజన్‌లో రూ.2,700 నుంచి రూ.3వేల వరకు ధర పెట్టారని ఇప్పుడు రూ.2150 నుంచి రూ.2,200 వరకు కొనుగోలు చేయడం సరైందికాదన్నారు. నిబంధనలను సడలించి ధాన్యం అంతటికి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.మద్దతు ధర కల్పించే విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి



# రైస్ మిల్లుల్లో అమ్మిన సన్నధాన్యానికి బోనస్ ఇవ్వాలి

### జిల్లా మంత్రులు సీఎంను ఒప్పించాలి

### రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–**నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో పండించిన సన్నరకం ధాన్యాన్ని రైతులు రైస్ మిల్లుల్లో అమ్మిన ప్రభుత్వం రూ.500 బోనస్ అందజేయాలని రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు, ఎఎంసి మాజీ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి అవంతిపురం రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్ళను ఆయన సోమవారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల తెచ్చిన సన్నధాన్యాన్ని పరిశీలించి వారికి మిల్లుల వారిచ్చిన ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం కారణంగా సన్న రకం ధాన్యాన్ని రైతులు రైస్ మిల్లులోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉన్నందున దీని గురించి జిల్లా మంత్రులు, సీఎం రేవంత్రెడ్డికి సమగ్రంగా వివరించాలన్నారు. గత వానకాలం సీజన్లో క్వింటాలకు 2600 నుంచి 2700 వరకు సన్నధాన్యంకు ధర లభించాయని ఈసారి రూ .2,200 కే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఏడాది రైతుబంధు, రైతు భరోసా ప్రభుత్వం అధికారికంగా ఇవ్వలేదని బోనస్ కూడా వర్తింప చేయకపోతే రైతులు అన్యాయమైపోతారని అన్నారు. పెట్టుబడి వ్యయం మూడింతలు పెరిగిందని రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఐకెపి కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ప్రభుత్వం బోనస్ ఎగవేతకు చేసిన కుట్రని ఆరోపించారు. ఎంతో శ్రమపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోనస్ వర్తింపజేయాలని కోరారు.

# రమణ బాబుకు అభినందనలు తెలిపిన జన సైనికులు



**ఉప్పలగుప్తం(నవభూమి)** రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు, చిక్కం బీముడు. గండి స్వామి ,ఆకుల బుజ్జి , ఆకేటి శ్రీను. మను నిమ్మకాయల, ఆర్లపల్లిదుర్గ,రమేష్ తూము,నాగిరెడ్డి రాంబాబు, గొలకోటి వెంకటేష్, రామ్ అఖిల్ నిమ్మన, మహమ్మద్ షరీఫ్,పాల్గొన్నారు

# మిల్లుల వద్ద ధాన్యం క్రయవిక్రయాలపై పోలీస్ నిఘా



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అవతవకలు జరగకుండా పోలీస్ నిఘా పెట్టారు. పోలీస్ మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేలా నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ చర్యలు తీసుకున్నారు. జిల్లాలోనిదాదాపు 110 రైస్ మిల్లులు ముఖ్యంగా మిర్యాలగూడ రైస్ మిల్లుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.రైతులకు ఎలాంటి అవకతవకలు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కొనుగోళ్ల విషయంలో మోసాలకు పాల్పడడం, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవన్నారు.రైతులు దళారుల మాటలు విని మోసపోవద్దన్నారు.

## కార్మికుల శ్రమ దోపిడీకి

# వ్యతిరేకంగా ఉద్యమించాలి

- కార్మికుల హక్కులను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వం
- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్






**మిర్యాలగూడ–నవభూమి:–**పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు, మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ తెలిపారు. ఏఐటియుసి నల్లగొండ జిల్లా శిక్షణా తరగతులు సోమవారం మిర్యాలగూడ కరీం ఫంక్షన్ హాల్ లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. శిక్షణా తరగతుల్లో ఏఐటియుసి చరిత్ర, కార్మిక చట్టాలు అనే అంశంపై యూసుఫ్ బోధించారు. 1920లో ఆవిర్భవించిన ఏఐటియుసి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పాత్ర పోషించిందని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది మొదట ఏఐటియుసి అని యూసుఫ్ తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు ఆ తర్వాత స్వాతంత్ర్య భారతదేశంలోను అలుపెరుగని పోరాటాలతో హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసికి దక్కుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలకులు ఆవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గము నిర్వహించే పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మిక, మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉద్యమ నేపథ్యం కార్మికుల సమస్యలు పోరాట మార్గాలపై దశదిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు ఎండి.సయీద్, కెఎస్ రెడ్డి పానం వెంకట్రావు సహాయ కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు దోటి వెంకన్న జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా యాదయ్య, డీ.లింగానాయక్ వలపట్ల వెంకన్న, శాంతాబాయి, డి రాణి. సుజిత, వనజ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి మెరుగు..!

**సూర్యాపేట–నవభూమి:** మత్స్యకారులను ఆదుకొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి.రాయితీపై చేప పిల్లలు అందించడంతో పాటు పీఎంఎంఎస్వై పథకాన్ని ప్రవేశపెట్టాయి.ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనతో మరింత ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకానికి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో 157 మత్స్య సహకార సంఘాలున్నాయి. వీటిలో ప్రాథమిక మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు 148 ఉండగా 16,741 మంది సభ్యులు ఉన్నారు. 4 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు 250 మంది సభ్యులు, 5 మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘాలుండగా 285 మంది సభ్యులు ఉన్నారు. వీరందరూ మత్స్యకార వృత్తిలో కొనసాగుతూ జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రధాన మంత్రి మత్స్యయోజనకు దరఖాస్తుల ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరం 2004-25 ముగింపు వరకు కొనసాగనుంది.అందుబాటులో మూడు చక్రాల వాహనాలుమత్స్యకారులకు ప్రస్తుతం మూడు చక్రాల వాహనాలు అందుబాటులో ఉన్నాయి. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులూ అర్హులే. చేపలను ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం ద్వారా ఆదాయం పెంపే లక్ష్యంగా యూనిట్లను అందిస్తున్నారు. వీటిని పొందేందుకు ముందుగా అర్హులైన లబ్ధిదారులు వాటా ధనం చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం వారికి రాయితీ సొమ్మును విడుదల చేస్తారు. జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. అక్కడ ఏ యూనిట్‌కు దరఖాస్తు చేయాలో వివరాలు ఉంటాయి. పూర్తి చేసిన దరఖాస్తులను ఆ శాఖ కార్యాలయంలో సమర్పించాలి.



# రైతు ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులను మూసేస్తాం

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** రైతులకు మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులను సీజ్ చేస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం వేములపల్లి మండలంలోని ఓ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అక్కడ రైతుల ధాన్యం ధర తక్కువగా వేశారని చెప్పడంతో మిల్లు యజమానిని పిలిచి మద్దతు ధర ఇవ్వాలని సూచించారు. తేమ శాతం ఎంత ఉన్న తప్పనిసరిగా మద్దతు ధర ఇవ్వాలని అలా కాదని ధర తగ్గిస్తే మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని స్వాధీనం చేసుకోని మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ ఎం.నారాయణఅమిత్ మాట్లాడుతూ ప్రతిరోజు మిల్లుల్లో ధాన్యం కొనుగోలు వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఏరోజుకారోజు వివరాలను తమకు సమర్పించాలన్నారు. ధాన్యానికి తక్కువ ధర ఇస్తే ఊరుకోబోమని, తప్పనిసరిగా మద్ధతు ధర ఇవ్వాల్సిందేనని, అలా ఇవ్వకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అవంతీపురం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరీష్, ఏడీఏ బి.దేవ్‌సింగ్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డీప్యూటీ తహసీల్దార్ జావిద్, ఆర్ఐ రామకృష్ణ, మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మిల్లులను తనిఖీ చేసిన డీసిఎస్ఓ వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ–నవభూమి:** సోమవారం పట్టణం శివారులోని సూర్య తేజ, ఆర్ఎస్వి మహర్షి, సూర్య, ఆంజనేయ రైస్ మిల్లులను నల్లగొండ జిల్లా పౌరసరరాలశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు సోమవారం తనిఖీ చేశారు. ధర, ఇతర సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో ఫామ్ బి నిర్వహించడం లేదని తేలడంతో ప్రతి నెల రికార్డులు సమర్పించాలని ఆదేశించారు. తక్కువ ధర వేసిన మిల్లులకు నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. తేమ, పొట్టు, తాలు ఉన్నాయని సాకు చెప్పి ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తే ఉరుకోబోమన్నారు. ఖచ్చితంగా ధాన్యానికి మద్దతు ఇవ్వాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలిగించ కూడదన్నారు. ఏరోజుకారోజు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధర విషయంలో రైతులకు అన్యాయం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మిల్లు కొనుగోలు విషయంలో రికార్డుల నిర్వహణ చేయాలన్నారు. నివేదికను ప్రతిరోజు సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పౌరసరఫరాలసంస్థ జిల్లామేనేజర్ హరీష్ తహసిల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ జావీద్ పాల్గొన్నారు.



# ఘనంగా కార్తీక వనభోజనాలు

## వనభోజనాలలో పాల్గొన్న కర్ణభక్త బసవేశ్వర మైత్రి సేన సంఘ సభ్యులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 11** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కర్ణభక్త బసవేశ్వర మైత్రి సేన ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జలాల్పురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలంతా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అందరూ సహనం పత్తి భోజనాలతో కార్తిక వనభోజనాలలో పాల్గొన్నారు కుడికాల భాస్కర్ కర్ణభక్త బసవేశ్వర మైత్రి సేన అధ్యక్షుడు శలా సుబ్బారావు, ఉపాధ్యక్షులు కాసకోటి నాగులు ,ప్రధాన కార్యదర్శి అంధ కోటి,మణికంఠ సహాయ కార్యదర్శినిల్లా శ్రీనివాసరావు, కోశాధికారి కాసా ఆ వీర గణేష్ ,కార్యవర్గ సభ్యులు గుడిమెట్ల మల్లికార్జునరావు, అందకోటి వెంకటేష్ ,వాసా సుబ్రహ్మణ్యం, పొన్న కోటేశ్వరరావు, హేమంత్, రాజేష్ ,తదితరులు ఉన్నారు.

# టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద చేనేత కార్మికురాలి మృతదేహానికి దహన సంస్కారాలు

## మృతదేహానికి నివాళులర్పిస్తున్న టిఆర్ ఫౌండేషన్ సభ్యులు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 11** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి నిరుపేద చేనేత కార్మికురాలు చిటుకుల భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ నేపథ్యంలో మృతురాలికి దహన సంస్కారాలు చేయడానికి బంధువులు ఎవరూ లేకపోవడం,ఇల్లు లేకపోవడంతో దహన సంస్కారాలు చేయడానికి కూడా ఎవరు ముందు రాకపోవడంతో టిఆర్ పౌండేషన్ ఈ సమస్యను గుర్తించి వెంటనే మృతదేహానికి దహన సంస్కారాలు కోసం కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాట్లను ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ సమకూర్చారు. అనంతరం టిఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతదేహానికి నివాళులర్పించి అంతక్రియలో పాల్గొన్నారు. నాయకులు చింతకింది రమేష్,అంకం పాండు, కర్నాటిపురుషోత్తం, ఏలే బిక్షపతి, ఆటిపాముల మహేందర్, పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

## దగ్ధమవుతున్న ఫర్నిచర్ దుకాణం









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 11** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారము షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధం అయిన సంఘటన చోటుచేసుకుంది. పురపాలక కేంద్రానికి చెందిన డి.జంగయ్య శ్రీ సాయి మెటల్ మర్చంట్ దుకాణాన్ని నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన యజమాని ,చుట్టుప్రక్కల వారు ,పోలీసులు మంటలను ఆర్పారు. షాపులోని సామాను మొత్తం కాలిపోవడంతో భారీ ఆస్తి నష్టం కావడంతో యజమాని లబోదిబోమన్నాడు. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి , తహసిల్దార్ మహేందర్ రెడ్డి ,ఆర్ఐ వెంకట్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# దేవాలయంలో షెడ్ నిర్మాణం భూమి పూజలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–**మిర్యాలగూడ పట్టణంలోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం (గీతా మందిర్)లో ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్మిస్తున్న దేవాలయ షెడ్ భూమి పూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు కుశలయ్య, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బి. శ్రీనివాస్, నాగునాయక్, సత్యనారాయణ, ఆయిల్ శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





# పెన్నా సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలి

### సబ్ కలెక్టర్ అమిత్‌కు సిపిఐ మండల కార్యదర్శి లింగానాయక్ వినతి



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–**నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామం వద్దగల పెన్నా సిమెంట్ పరిశ్రమ గనుల విస్తరణ సున్నపురాయి ఉత్పత్తి పెంపు పై ఈనెల 12న చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి దీరావత్ లింగానాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. ప్లాంటు నిర్మాణం కోసం 354 హెక్టార్ల భూమిలో గల సున్నపురాయిని తవ్వి సిమెంట్ గా మార్చేందుకు కలెక్టర్ ప్రతిపాదించారన్నారు. పెరుగుతున్న కాలుష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు, పశుపక్షాదులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేసి ప్లాంటు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు

# రైస్ మిల్లుల వద్ద పోలీసు బందోబస్తు



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులకు ధాన్యం ట్రాక్టర్లు వందలాది రావడంతో నల్గొండ రోడ్డు కోదాడ రోడ్డు సాగర్ రోడ్డు దాన్యం ట్రాక్టర్లతో బారులు తీరడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని స్టేషన్ల నుంచి పోలీసులను రప్పించి ప్రతి మిల్లు వద్ద బందోబస్తు చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు ఈ సందర్భంగా డిఎస్పి కె.రాజశేఖర్ రాజు మాట్లాడుతూ రైతులు సమయమనంతో మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకొని వెళ్లాలని సూచించారు రోడ్ల వెంట క్యూ పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. రోడ్లు బ్లాక్ చేయటం వలన ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు మిర్యాలగూడ పట్టణానికి వచ్చే మూడు ప్రధాన రోడ్లలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా సహకరించాలని కోరారు బందోబస్తులో రూరల్ సీఐ కె.వీరబాబు ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణయ్యలున్నారు.

# వానాకాలం రైతులు పండించిన ధాన్యం



**మిర్యాలగూడ–నవభూమి:–** వానాకాలం రైతులు పండించిన ధాన్యం రైస్ మిల్లుల వద్ద అమ్ముకునేందుకు టోకెన్ విధానాన్ని ఈనెల 13 నుండి అమలు చేయనున్నట్టు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సోమవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. ధాన్యం ట్రాక్టర్లు కుప్పలు తెప్పలుగా రైస్ మిల్లులకు వస్తుండటంతో వెంటనే కొనుగోలు జరగక పోవడంతో రైతులు, ఇటు మిల్లర్లు, ఆటు అధికారులు, ట్రాఫిక్ అంతరాయంతో పోలీసులకు ఇబ్బందులు కలుగుతుందని ఆయన అన్నారు. దీంతో టోకెన్ లో పేర్కొన్న తేదికి ధాన్యం ట్రాక్టర్లలో తీసుకు వస్తె ఎవరికి ఇబ్బంది ఉండదని అందుకు గాను టోకెన్ జారీ చేస్తామని తెలిపారు. సంబంధిత మండల వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులకు పట్టాదారు పాసుపుస్తకాల జెరాక్స్ సమర్పించి టోకెన్ పొందాలని సూచించారు.

# వే బ్రిడ్జిల్లో తూనికల కొలతల అధికారుల తనిఖీలు

### రూ.70వేలు జరిమానా





**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి గ్రామ పంచాయతీ శివారులోని రైస్ మిల్లుల్లో సోమవారం సాయంత్రం జిల్లా తూనికల కొలతల అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో వే బ్రిడ్జి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వే బ్రిడ్జిల్లో పది టన్నులకు గాను 20 కిలోల తేడా ఉండడంతో 75 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఎంఎస్పికి తక్కువకు ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ త్రిపాఠి

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 11:–** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రు.2320 కన్నా తక్కువగా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో కోరారు. ఒకవేళ ఎవరైనా రైస్ మిల్లరు మద్దతు ధర కన్నా తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను మోసం చేసినట్లయితే అట్టి రైస్ మిల్లును సీజ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రైస్ మిల్లును సీజ్ చేయడంతో పాటు, ఆ మిల్లుకు సంబంధించిన అన్ని రకాల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా మార్కెటింగ్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, పొల్యూషన్ లైసెన్స్, విద్యుత్ లైసెన్స్ వంటివి రద్దు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2320 రూపాయలకు తక్కువ కాకుండా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆమె కోరారు. రైతులు ధాన్యాన్ని అమ్మేందుకు రైస్ మిల్లులకు వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు, బోనస్ ను కూడా పొందాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.



# వేలం వేసిన ధాన్యం ఇవ్వాల్సిందే



**నల్లగొండ–నవభూమి:** వేలం వేసిన ధాన్యం గుత్తేదారుకు ఇప్పించే విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.మిల్లర్లు తమ వద్ద ఉన్న వేలం ధాన్యం డిసెంబరు 31 వరకు అప్పగించాలి. లేని పక్షంలో జరిమానా విధించాలని నిర్ణయం తీసుకుంది. దాదాపు 10 నెలల తరువాత ప్రభుత్వం వేలం వేసిన ధాన్యం గుత్తేదారుకు అప్పగించే విషయంలో ఒక అడుగు ముందుకు వేసింది.ఎప్పటిదంటే..2022–23 సంవత్సరానికి సంబంధించి యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. వివిధ కారణాలతోపాటు అప్పుడు వర్షాలు పడటం వల్ల ధాన్యంలో నాణ్యత లేదని, తాము సీఎంఆర్ పెట్టలేమని మిల్లర్లు అనడంతో ప్రభుత్వం ఆ ధాన్యాన్ని టెండరు ద్వారా పది నెలల క్రితం వేలం వేసి అమ్మింది. కొనుగోలు చేసిన కాంట్రాక్టరు ధాన్యాన్ని కొంత స్వాధీనం చేసుకున్నారు. ఎక్కువగా మిల్లుల్లోనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉంది.డిసెంబరు 31 తర్వాత జరిమానాతో..మ్మడి జిల్లాలో దాదాపు 5,42,297 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల నుంచి గుత్తేదారుకు రావాల్సి ఉంది. డిసెంబరు 31 వరకు తీసుకున్న ధాన్యం అప్పగించాలని తాజాగా పౌరసరఫరాలశాఖ మిల్లర్లకు సూచించింది. ఇవ్వలేకపోతే జనవరి 1 నుంచి 25 శాతం జరిమానాతో చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ధాన్యాన్ని టెండరు ద్వారా అమ్మింది క్వింటాకు రూ.2 వేలు, గడువు తరువాత ఇవ్వాల్సి వస్తే రూ.2,500 చొప్పున చెల్లించాలని తాజా ఉత్తర్వులో పేర్కొన్నారు.ఇదీ వివాదం మిల్లుల్లో ధాన్యం లేకుంటే మిల్లర్లు డబ్బు చెల్లించాలని గుత్తేదారు అంటున్నారు. ఇప్పటికే కొందరు మిల్లర్లు నగదు చెల్లించగా, చాలా మంది చెల్లించలేదు. కొన్ని మిల్లుల్లో దీర్ఘకాలం నిల్వ చేయడం వల్ల అవి రంగు మారాయని, ఇది తమకు సంబంధం లేదని చెబుతున్నట్లు సమాచారం. అందువల్లే గుత్తేదారు ధాన్యం తీసుకపోవడం లేదని కొందరు మిల్లర్లు చెబుతున్నారు. కొన్ని మిల్లుల్లో ప్రభుత్వం సీఎంఆర్ ధాన్యం వేలం వేసే సమయానికే ధాన్యం మాయమైనట్లు సమాచారం. దీంతో గుత్తేదారు ధాన్యం లేదా డబ్బు అయినా చెల్లించాలని కోరుతున్నాడు. ఈ మేరకు ఇటీవల గుత్తేదారు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంతో ప్రభుత్వం కూడా మిల్లర్లపై ఒత్తిడి పెంచింది.

# ఆధ్యాత్మిక సేవలో.. వారు..!

**మోతె,–నవభూమి:** వంశంలోని ఓ పెద్దాయన ఆధ్యాత్మిక సేవ కోరికకు ప్రతి రూపంగా ఆ వంశానికి చెందిన నేటితరం వారసులంతా కలిసి దేవాలయం నిర్మించారు...మండలంలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన కొండపల్లి దామోదర్‌రెడ్డి గ్రామం పక్కనే నాగులబండ గుట్టపై ఉన్న పురాతన నాగలింగేశ్వరస్వామి మందిరం వద్ద ఆలయం నిర్మించాలనేది ఆయన కోరిక. అది పూర్తి చేయకుండానే తాను తనువు చాలించారు. అయినా పెద్దాయన కోరిక నెరవేర్చేందుకు గ్రామంలోని ఆ వంశానికి చెందిన వారసులంతా కలిసి ఏకంగా రూ.50 లక్షల వ్యయంతో గుట్టపై శ్రీ నాగలింగేశ్వర స్వామికి నూతన దేవాలయం నిర్మాణానికి పూనుకున్నారు. అనుకున్నదే తడవుగా వంశవృక్షానికి సంబంధించిన బంధువులంతా తలో చేయి వేసి నెలల వ్యవధిలోనే గుట్టపై నూతన దేవాలయాన్ని నిర్మించారు. ప్రాచీన కాలం నుంచి ఈ గుట్టపై రాళ్లతో నిర్మించిన మందిరం.. అందులో శివుని లింగాకారం, ఆ పక్కనే పుట్ట వద్ద నాగదేవత రూపాన్ని స్థానిక ప్రజలు అనాదిగా కొలుస్తున్నారు. ఏటా నాగుల చవితికి ఇక్కడ మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. అదే పురాతన మందిరాన్ని ఆనుకుని గుట్ట శిఖరాగ్రాన నాగ లింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం పూర్తి చేశారు. నూతన దేవాలయానికి గుట్టపైకి వెళ్లే భక్తుల కోసం రహదారి, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ ఆలయ నిర్మాణం పూర్తయింది.నేటి నుంచి ప్రతిష్ఠా మహోత్సవాలు శివ భక్తుల సౌకర్యార్థం కొండపల్లి వంశస్థులంతా కలిసి నాగులబండ గుట్టపై నిర్మించిన నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 11 నుంచి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, ఛైర్మన్ కొండపల్లి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు నూతన ఆలయం ముస్తాబైనట్లు పేర్కొన్నారు. శ్రీ పార్వతి సమేత నాగలింగేశ్వర స్వామి, గణపతి, కుమారస్వామి, నందీశ్వరుడు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుపనున్నట్లు వివరించారు. హోమాలు, యాగాలు తదితర ప్రత్యేక పూజలు 11, 12 తేదీల్లో జరగనున్నాయి.